నమస్తే తెలంగాణ
నిపుణ Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## సింగరేణి సీఎండీకి అవార్డు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ (ఐఐఐఈ) సంస్థ అందించే పర్ఫామెన్స్ ఎక్సలెన్స్ అవార్డు-2024కు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం ఎంపికయ్యారు. ఉత్తరాఖండ్‌లోని ముస్సోరిలో మే 31న జరిగిన 24వ జాతీయ స్థాయి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సమావేశంలో బలరాం తరఫున సంస్థ ఆపరేషన్స్ అండ్ పర్సనల్ డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్ ఈ అవార్డును అందుకున్నారు. ఆయన సారథ్యంలో 2023-24లో సింగరేణి 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, రవాణాతో పాటు రూ.35,700 కోట్ల టర్నోవర్‌ను సాధించింది. కంపెనీల విభాగంలో అద్భుతమైన పనితీరును కనబరిచిన సింగరేణి సంస్థకు కూడా పర్ఫామెన్స్ ఎక్సలెన్సీ అవార్డును అందజేశారు.

# ఎస్టీ జనాభా 98 శాతం ఉన్న జిల్లా ఏ రాష్ట్రంలో ఉంది?

గ్రూప్స్ ప్రత్యేకం
జాగ్రఫీ

### భారతదేశ జనాభా

1. మానవాభివృద్ధి సూచిక (హెచ్‌డీఐ)కు సంబంధించి కానిది?
ఎ. స్థూల జాతీయోత్పత్తికి ప్రత్యామ్నాయాన్ని శోధించే క్రమంలో మానవాభివృద్ధి సూచికను అభివృద్ధి చేశారు
బి. పాకిస్థాన్ ఆర్థికవేత్త మహబూబ్ ఉల్ హక్ నాయకత్వంలో హెచ్‌డీఐని రూపొందించారు
సి. హెచ్‌డీఐని 1990లో ప్రవేశ పెట్టారు
డి హెచ్‌డీఐలో వయోజన అక్షరాస్యత రేటును పరిగణనలోకి తీసుకోరు
1) ఎ, బి, సి 2) ఎ, బి 3) బి, డి 4) డి

2. ప్రపంచంలో అత్యధిక మానవాభివృద్ధిగల దేశం?
1) స్విట్జర్లాండ్ 2) నార్వే
3) ఐస్‌లాండ్ 4) ఇంగ్లండ్

3. 2011 జనాభా లెక్క ప్రకారం పట్టణం అంటే..
ఎ. మున్సిపాలిటీ లేదా కార్పొరేషన్ లేదా కంటోన్మెంట్ లేదా నోటిఫైడ్ ప్రదేశం
బి. కనీసం మగ శ్రామికుల్లో 75 శాతం మంది వ్యవసాయేతర రంగాల్లో పని చేయాలి
సి. జన సాంద్రత చ.కి.మీ.కు కనీసం 400 మంది ఉండాలి
1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

4. అధిక మురికివాడలు కలిగిన రాష్ట్రం ఏది?
1) తమిళనాడు 2) మధ్యప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ

5. కంటోన్మెంట్ బోర్డ్ అనేది ఏ రకమైన పట్టణం?
1) చట్టబద్ధమైన పట్టణం 2) సెన్స్ పట్టణం
3) పట్టణ సముదాయం 4) కాస్మోపాలిటన్ పట్టణం

6. కింది వాటిలో వలసలకు కారణమైన ఆకర్షక కారణం కానిది ఏది?
1) విలాసవంతమైన జీవితం
2) ఆధిక వేతనాలు
3) మెరుగైన విద్య, ఆరోగ్య సేవలు
4) పౌర యుద్ధం

7. 2001-11 మధ్య పెరిగిన జనాభా 18.19 కోట్లు. అయితే 1991-2001 మధ్య పెరిగిన జనాభా కంటే ఎంత తక్కువ?
1) -0.4 శాతం 2) -0.3 శాతం
3) -0.2 శాతం 4) -0.5 శాతం

8. 2022, నవంబర్ 15న రూ.800 కోట్లకు ప్రపంచ జనాభా చేరింది. ఆ 800వ కోట్ల బేబీ ఎక్కడ జన్మించింది?
1) జకార్త 2) మనీలా
3) ముంబయి 4) వాషింగ్టన్

9. దేశంలో మరణాల రేటు తగ్గుదలకు కింది వాటిలో సరైనవి గుర్తించండి?
1) పోషక లభ్యత 2) అంటువ్యాధుల నివారణ
3) రక్షిత మంచినీరు 4) పైవన్నీ సరైనవే

10. ప్రపంచ జనాభా అత్యంత వేగంగా పెరుగుతుంది. కింది ఏ దేశంలో మరీ అత్యంత వేగంగా పెరుగుతుంది?
1) పాకిస్థాన్ 2) దక్షిణ సూడాన్
3) బంగ్లాదేశ్ 4) ఏదీకాదు

11. జనాభా విస్తరణను ప్రభావితం చేయని అంశాన్ని గుర్తించండి?
1) శీతోష్ణస్థితి 2) రవాణా సౌకర్యాలు
3) మృత్తికలు 4) రాజకీయ కారణాలు

12. ప్రపంచ వ్యాప్తంగా అధికారికంగా ఏ మతాన్నీ పాటించని వారి జనాభా ఎంత?
1) 112 కోట్లు 2) 110 కోట్లు
3) 100 కోట్లు 4) 90 కోట్లు

13. ప్రస్తుతం ప్రపంచ అక్షరాస్యత రేటు 87 శాతం కాగా 1820లో ప్రపంచ అక్షరాస్యత రేటు సమారుగా..
1) 15 శాతం 2) 20 శాతం
3) 22 శాతం 4) 12 శాతం

14. దేశంలో మొదటిసారి జనాభా పెరుగుదల రేటు అత్యధికంగా 24.8 శాతం ఎప్పుడు నమోదయ్యింది?
1) 1981 2) 1991 3) 1971 4) 1961

15. గ్రామీణ జనాభా శాతం అల్పంగా మొదటి మూడు రాష్ట్రాలను వరుస క్రమంలో రాయండి?



1) గోవా, మిజోరం, తమిళనాడు
2) మిజోరం, గోవా, తమిళనాడు
3) గోవా, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్
4) తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, గోవా

16. పట్టణ జనాభా శాతం అల్పంగా ఉన్న రాష్ట్రాలను గుర్తించండి?
1) హిమాచల్‌ప్రదేశ్, బీహార్, అసోం
2) అసోం, అరుణాచల్‌ప్రదేశ్, బీహార్
3) హిమాచల్‌ప్రదేశ్, అసోం, నాగాలాండ్
4) అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, అసోం

17. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ లింగ నిష్పత్తి 943:1000 కాగా లింగ నిష్పత్తి అత్యల్పంగా ఉన్న రాష్ట్రాలను గుర్తించండి?
1) జమ్ము కశ్మీర్, హర్యానా, సిక్కిం
2) మధ్యప్రదేశ్, హర్యానా, సిక్కిం
3) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ లఢఖ్
4) లఢఖ్, ఉత్తరాఖండ్, జమ్ము కశ్మీర్

18. ఎస్సీ జనాభా లేని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలను గుర్తించండి?
1) నాగాలాండ్, మిజోరం, లక్షదీవులు
2) అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, అండమాన్ అండ్ నికోబార్ దీవులు
3) నాగాలాండ్, లక్షదీవులు, అరుణాచల్‌ప్రదేశ్
4) పైవన్నీ

19. 2011 ప్రకారం దేశంలో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జనాభా పెరిగింది. ఆ పెరిగిన జనాభా ఎంత?
1) 2.10 కోట్లు 3) 2 కోట్లు
3) 3 కోట్లు 4) కోటి

20. ఎస్టీ జనాభా అత్యధిక శాతం సెర్చిప్ జిల్లాలో నమోదయ్యింది. అది 98 శాతంగా ఉంది. ఈ జిల్లా కింది ఏ రాష్ట్రంలో ఉంది?
1) నాగాలాండ్ 2) త్రిపుర
3) సిక్కిం 4) మిజోరం

21. 2011 దేశ జనాభా లెక్కల ప్రకారం 5.5 శాతం మంది మురికి వాడల్లో నివసిస్తున్నారు. దేశంలో మురికి వాడల్లో నివసించే వారి జనాభా సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాన్ని గుర్తించండి?
1) ఆంధ్రప్రదేశ్ 2) పశ్చిమ బెంగాల్
3) ఉత్తరప్రదేశ్ 4) మహారాష్ట్ర

22. దేశంలో అతిపెద్ద మురికివాడను గుర్తించండి?
1) ముంబయిలోని ధార్వాడ్
2) ఢిల్లీలోని దక్షిణ ఢిల్లీ
3) మిజోరంలోని హర్చిస్
4) ఉత్తరప్రదేశ్‌లోని లక్నో

23. దేశంలో అత్యంత ప్రాచీన భాష సంస్కృతం. దీని నుంచి అనేక ఇండో-ఆర్యన్ భాషలు ఉద్భవించాయి. ప్రస్తుతం సంస్కృతం కింది ఏ రాష్ట్రంలో రెండో భాషగా ఉంది?
1) రాజస్థాన్ 2) పశ్చిమబెంగాల్
3) ఉత్తరాఖండ్ 4) మహారాష్ట్ర

24. జార్వాస్, సెంటినలీస్, ఓంజెస్ తెగల్లో నీగ్రిటాయిడ్ జాతి లక్షణాలు కనిపిస్తాయి. ఈ జాతివారు కింది ఏ రాష్ట్రం/ కేంద్రపాలిత ప్రాంతంలో కనిపిస్తున్నారు?
1) పుదుచ్చేరి 2) హిమాచల్‌ప్రదేశ్
3) అండమాన్ నికోబార్ దీవులు 4) తమిళనాడు

25. దేశంలో బాల, బాలికల లింగ నిష్పత్తిని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం'బేటీ బచావో-బేటీ పఢావో' పథకాన్ని ఎప్పుడు ప్రారంభించింది?
1) 2015, జనవరి 22 2) 2015, ఫిబ్రవరి 22
3) 2015, మార్చి 22 4) 2015, ఏప్రిల్ 22

26. 2011 ప్రకారం దేశంలో అధిక జనాభా వృద్ధి రేటు గల రాష్ట్రం మేఘాలయ (27.8 శాతం) కాగా తక్కువ వృద్ధి రేటు -0.47 శాతంగా కింది ఏ రాష్ట్రంలో/ కేంద్రపాలిత ప్రాంతంలో నమోదైంది?
1) సిక్కిం 2) నాగాలాండ్
3) మిజోరం 4) పుదుచ్చేరి

27. ప్రపంచంలో ఎక్కువ మంది మాట్లాడే భాషల అవరోహణ క్రమాన్ని గుర్తించండి?
1) మాండరిన్-ఇంగ్లిష్-అరబిక్-హిందీ-స్పానిష్
2) మాండరిన్-స్పానిష్-అరబిక్-హిందీ-ఇంగ్లిష్
3) మాండరిన్-స్పానిష్-ఇంగ్లిష్-హిందీ-అరబిక్
4) మాండరిన్-స్పానిష్-ఇంగ్లిష్-అరబిక్-హిందీ

28. Iవ దశలో 1891-1921 మధ్య 30 సంవత్సరాల్లో దేశ జనాభా 1.5 కోట్లు మాత్రమే పెరిగింది. ఈ కాలవ్యవధిలో వార్షిక వృద్ధి రేటు 0.19 శాతంగా మాత్రమే ఉంది. ఈ కాలంలో జనన, మరణాల రేట్లు అల్పంగా ఉండటం వల్ల వృద్ధి రేటు స్వల్పంగా పెరిగింది. అందువల్ల ఈ దశను ఏమని పిలుస్తారు?
1) అసంబద్ధతతో కూడిన జనాభా
2) అల్పవృద్ధితో కూడిన దశ
3) స్తబ్దతతో కూడిన జనాభా దశ 4) ఏదీకాదు

29. దేశంలో మొట్టమొదటిసారి 1911తో పోలిస్తే 1921 దశకంలో జనాభా తగ్గింది. అంటే 1921లో జనాభా రుణాత్మక వృద్ధి నమోదయ్యింది. కారణం?
1) 1918లో ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గడం
2) 1918లో రాజకీయ అనిశ్చితి వల్ల
3) 1918లో ఇన్‌ఫ్లూయెంజా వల్ల
4) 1918లో అనావృష్టి వల్ల

30. నాలుగు దశలుగా భారత జనాభాను 'మార్క్స్' విభజించాడు. ఏ దశలో జనాభా విస్ఫోటనం సంభవించింది?
1) ఒకటో 2) రెండో 3) మూడో 4) నాలుగో

31. దేశంలో వార్షిక జనాభా పెరుగుదల రేటు కింది ఏ దేశ జనాభా కంటే ఎక్కువ?
1) ఆస్ట్రేలియా 2) కెనడా 3) బ్రెజిల్ 4) ఫ్రాన్స్

32. గత శతాబ్ద కాలంలో దాదాపు నాలుగు రెట్లు పెరిగిన దేశ జనాభా వృద్ధి రేటును నాలుగో దశలో చర్చించవచ్చు. ఆ దశలను సరిగ్గా జతపర్చండి?
1. మొదటి దశ (1901-21) ఎ. స్థిరత్వంతో కూడిన వృద్ధి దశ
2. రెండో దశ (1921-51 బి. నిలకడతో కూడిన క్రమమైన వృద్ధి దశ
3. మూడో దశ (1951-81) సి. వేగవంతమైన వృద్ధి దశ
4. నాలుగో దశ (1981-ప్రస్తుతం) డి. మందగమనంతో కూడిన తిరోగమనం
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
4) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

33. మూడో దశలో దేశ జనాభా దాదాపు రెండు రెట్లు పెరిగి జనాభా వృద్ధి రేటు 2.2గా నమోదైంది. ఇందుకు కారణాలు గుర్తించండి?
ఎ. హరిత విప్లవ పథకం ప్రవేశ పెట్టడం
బి. శాస్త్రసాంకేతిక, వైద్య రంగాల్లో పురోగతి
సి. పారిశ్రామికీకరణ వల్ల జీవన ప్రమాణాలు మెరుగుపడటం
1) ఎ, బి 2) బి, సి 3) ఎ, బి, సి 4) ఏదీకాదు

34. దేశంలో శ్రామిక జనాభా వయస్సు 15-59 సంవత్సరాలుగా పరిగణించబడుతుంది. ఈ వయస్సు వారు 2011 జనాభా లెక్కల ప్రకారం ఎంత శాతం ఉన్నారు?
1) 52.5 శాతం 2) 61.5 శాతం
3) 65.5 శాతం 4) 62.5 శాతం

35. ఒక దేశ జనాభా ఆయుర్దాయం అనేది ఆ దేశ ప్రజల సగటు జీవితాన్ని సూచిస్తుంది. 2001 జనాభా లెక్కల ప్రకారం భారత ఆయుర్దాయం 63 సంవత్సరాలు కాగా 2011లో ఎంతగా ఉంది?
1) 65.01 సంవత్సరాలు
2) 66.01 సంవత్సరాలు
3) 67.01 సంవత్సరాలు
4) 68.01 సంవత్సరాలు

36. 2000లో ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫారసులతో జనాభా విధానాన్ని ప్రకటించారు. దేశంలో మొదటి జనాభా విధానాన్ని ఎప్పుడు ప్రకటించారు?
1) 1976, ఏప్రిల్ 16 2) 1975, ఏప్రిల్ 16
3) 1977, ఏప్రిల్ 16 4) 1974, ఏప్రిల్ 16

37. కుటుంబ నియంత్రణ శాఖను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1956 2) 1976 3) 1978 4) 1966

38. మతపరంగా ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న మతాలను సరిగా అమర్చండి?
ఎ. హిందువులు బి. క్రైస్తవులు
సి. బౌద్ధులు డి. ముస్లింలు
1) ఎ, బి, సి, డి 2) డి, సి, బి, ఎ
3) సి, బి, డి, ఎ 4) బి, డి, సి, ఎ

39. ఇప్పటి వరకు దేశంలో అత్యధిక జనాభా వృద్ధి రేటు 1971 దశాబ్దంలో 24.80 శాతంగా నమోదైంది. 1987 దశాబ్దంలో వృద్ధి రేటు -0.1 శాతానికి తగ్గింది. 1981 దశాబ్దంలో ఎంత వృద్ధి రేటు నమోదయ్యింది?
1) 25.70 శాతం 2) 25.60 శాతం
3) 24.70 శాతం 4) 24.60 శాతం

40. 1991-2001 మధ్య దశాబ్దంలో వృద్ధి రేటు 21.54 శాతంగా నమోదైంది. 2001-11 మధ్య నమోదైన వృద్ధి రేటు ఎంత?
1) 16.6 శాతం 2) 17.6 శాతం
3) 18.6 శాతం 4) 19.6 శాతం

41. దేశంలో 2001 జనాభా లెక్కల నాటికి జిల్లాల సంఖ్య 593 కాగా, 2011 జనాభా లెక్కల నాటి జిల్లాల సంఖ్య ఎంత?
1) 620 2) 610 3) 630 4) 640

42. దేశంలో 0-6 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లల లింగ నిష్పత్తి క్రమంగా 1991 నుంచి తగ్గుతుంది. 2011 లెక్కల ప్రకారం...
1) 919 2) 927 3) 945 4) 1935

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1-4, | 2-1, | 3-4, | 4-1, | 5-1, |
| 6-4, | 7-1, | 8-2, | 9-4, | 10-2, |
| 11-4, | 12-1, | 13-4, | 14-3, | 15-1, |
| 16-1, | 17-1, | 18-4, | 19-2, | 20-4, |
| 21-4, | 22-1, | 23-3, | 24-3, | 25-1, |
| 26-2, | 27-4, | 28-3, | 29-3, | 30-2, |
| 31-1, | 32-1, | 33-3, | 34-4, | 35-3, |
| 36-1, | 37-2, | 38-4, | 39-3, | 40-2, |
| 41-4, | 42-1. | | | |

జీ గిరిధర్
సివిల్స్ ఫ్యాకల్టీ
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాద్, 9966330068

